RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com


# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 25 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 శుక్రవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## ప్రముఖ ఆర్థిక సహాయ సంస్థ జపాన్

## ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీతో చర్చలు



హైదరాబాద్ / నగరనిజం : రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల సమీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ ఆర్థిక సహాయ సంస్థ జైకా జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ తో చర్చలు జరిపింది. జపాన్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం టోక్యోలోని జైకా ప్రధాన కార్యాలయంలో జైకా యాజమాన్యంతో సమావేశమైంది.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా, జైకా సీనియర్ మేనేజర్లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండవ దశ, మూసీ నది పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని జైకాను కోరింది.హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, మౌలిక వసతుల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మెట్రో రైలు రెండవ దశ ప్రతిపాదనలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ తుది పరిశీలనలో ఉన్నాయని ముఖ్యమంత్రి జైకా బృందానికి తెలియజేశారు. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం వ్యయంలో 48 శాతం, అంటే రూ. 11,693 కోట్లను రుణంగా అందించి సహకరించాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని హామీ ఇచ్చారు. మెట్రో రైలు ప్రాజెక్టుతో పాటు మూసీ నది పునరుజ్జీవనం, కొత్త రేడియల్ రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి జైకా యాజమాన్యాన్ని కోరారు. హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ నగరాల స్థాయికి అభివృద్ధి చేయాలనే తన దీర్ఘకాలిక లక్ష్యాన్ని వారితో పంచుకున్నారు.ఈ సందర్భంగా జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా మాట్లాడుతూ, తెలంగాణతో జైకాకు సుదీర్ఘమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. మెట్రో రైలు విస్తరణతో పాటు ఇతర అర్హమైన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించాలని సూచించారు.

## వ్యాపార దిగ్గజం సోనీ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్ / నగరనిజం : జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం టోక్యో నగరంలో ప్రఖ్యాత మల్టీనేషన్ వ్యాపార దిగ్గజం సోనీ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సోనీ కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలిసింది.సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ప్రదర్శించిన కంపెనీ ప్రతినిధులు, ఆయా ఉత్పత్తులతో పాటు వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు.ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఎక్స్ , గేమింగ్ రంగాలలో పెట్టుబడుల విస్తరణకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది.ఎండ్–టు–ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి తమ భవిష్యత్తు విజన్‌ను వారితో పంచుకున్నారు.

## టోక్యో మెట్రోను సందర్శింన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిధి బృందం



హైదరాబాద్ / నగరనిజం : జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రఖ్యాత టోక్యో మెట్రోను సందర్శించింది. తొమ్మిది లైన్లతో సమర్థవంతంగా నిర్వహించబడుతున్న టోక్యో మెట్రో అత్యాధునిక కార్యాచరణ సామర్థ్యం, అధునాతన సాంకేతికతల వినియోగాన్ని తెలంగాణ బృందం పరిశీలించింది. స్థానిక ప్రయాణికులతో పాటు అంతర్జాతీయ పర్యాటకులకు అత్యంత సౌకర్యవంతమైన సేవలను అందిస్తున్న విధానాలను అధ్యయనం చేసింది.హైదరాబాద్ మెట్రో రైల్ రెండవ దశ విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించే క్రమంలో, ప్రపంచ స్థాయి రవాణా వ్యవస్థను అధ్యయనం చేసే క్రమంలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని బృందం టోక్యో మెట్రోను సందర్శించింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం, గుంటూరుకు చెందిన దీప్తి మృతి

**రోడ్డుపై నడిచి వెళుతుండగా వేగంగా వచ్చి ఢీకొన్న కారు**

**యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్‌లో ఎంఎస్ చదువుతున్న దీప్తి**

అమరావతి: అమెరికాలోని టెక్సాస్‌లో జరిగిన ఒక విషాదకరమైన రోడ్డు ప్రమాదంలో వంగవోలు దీప్తి అనే తెలుగు విద్యార్థిని మరణించింది. ఆమె ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రాజేంద్రనగర్‌కు చెందినది. దీప్తి ఇటీవల ఉత్తర టెక్సాస్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ డిగ్రీచేయడానికి టెక్సాస్‌లోని డెంటన్ నగరానికి వెళ్లింది. ఏప్రిల్ 12న, దీప్తి, ఆమె స్నేహితురాలు మేడికొండూరుకు చెందిన స్నిగ్ధ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా వేగంగా వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. దీప్తి తలకు తీవ్ర గాయం కాగా, స్నిగ్ధ స్వల్ప గాయాలతో బయటపడింది.ఇద్దరినీ వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. దీప్తి స్నేహితులు ఈ సంఘటన గురించి ఆమె తండ్రి హనుమంతరావుకు సమాచారం అందించారు. ఆ తర్వాత ఆయన గుంటూరులోని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కార్యాలయాన్ని సంప్రదించారు. అమెరికాలోని తన బృందం ద్వారా మంత్రికి ఈ సంఘటన గురించి సమాచారం అందింది. దీప్తికి సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సంరక్షణ అందేలా డాక్టర్ పెమ్మసాని వెంటనే తన బృందాన్ని పురమాయించారు. అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ దీప్తి చివరిశ్వాస విడిచింది. దీప్తి మృతదేహాన్ని గుంటూరుకు తిరిగి తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, శనివారం నాటికి అది వచ్చే అవకాశం ఉందని రవిశంకర్ పెమ్మసాని తెలిపారు.

## రోల్ మోడల్ భూభారతి

**సామాన్య ప్రజలకూ అర్థమయ్యేలా పోర్టల్**

**ధరణి చట్టాన్ని గంగలో కలిపాం**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



హైదరాబాద్ / నగరనిజం : తాము తెచ్చిన భూభారతి చట్టం దేశంలో రోల్ మోడల్‌గా నిలుస్తోందని రెవెన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్రపోకుండా మేధావులతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించా మన్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీ పూర్ గ్రామం, వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టాన్ని గం గలో కలిపామని వ్యాఖ్యానించారు.భూ భారతి రైతు భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని, సామాన్య ప్రజల కూ అర్థమయ్యేలా పోర్టల్ ఉంటుందని చెప్పారు. తమ భూముల సమస్యలు ధర ణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతిపక్ష ఎమ్మెల్యేలే అసెంబ్లీలో తన తో అన్నారని, కానీ వారే శాసనసభలో భూభారతి చట్టానికి ఆమోదం తెలపకుం డా అడ్డుపడ్డారని విమర్శించారు.ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. రైతుకు, భూమికి మధ్య ఉన్న బంధాన్ని ఈ చట్టం ధృడం చేస్తుందన్నారు. గత ప్ర భుత్వం ధరణితో వేలాది ఎకరాలను కొల్లకొడితే, భూ భారతి ద్వారా అర్హులైన పేదలకు భూములు పంచాలనే ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు.అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమ స్యను పరిష్కరించడమే భూభారతి ము ఖ్య ఉద్దేశమన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. మొదటి విడత 6 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇచ్చి మ్యాప్‌పై సర్వే యర్ సంతకంతో కంప్యూటర్‌లో నమో దు చేస్తామని చెప్పారు.మొదటగా 4 మండలాలను పైలెట్‌గా తీసుకున్నామని, మే 1 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాలకు జిల్లా కలెక్టర్లు వెళ్లి ఈ చట్టం గురిం చి ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తారని వెల్లడించారు. జూన్ 2 లోగా ఎంపిక చేసిన నాలుగు పైలెట్ గ్రామాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.ఖాజీపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, పరిగి ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చి ట్టెం పర్ణికారెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కు మార్ రెడ్డి, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.పూడూరులో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, విప్ పి.మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రా మ్మోహన్‌రెడ్డి, బయ్యాని మనోహర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పాల్గొన్నారు.

## భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం చేస్తుంది కలెక్టర్ రాహుల్ రాజ్






మెదక్, బ్యూరో/ నగర నిజం: తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మక కార్యక్రమం, భూభారతి చట్టం –2025, అవగాహన సదస్సు , గురువారం మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం, రెవిన్యూ అవగాహన సదస్సు లో ముఖ్య అతిధులు గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఎండిఓ కృష్ణమూర్తి, ఈ.ఈ పంచాయతీరాజ్ నరసింహులు, పి.ఎ.సిఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెంట గౌడ్ ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.భూ భారతి, రెవిన్యూ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.'రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల, ఉపముఖ్యమంత్రి వర్యులు, రెవిన్యూ శాఖ మాత్యులు సందేశాన్ని, వక్షువల్ ద్వారా రైతులు వీక్షించడం జరిగింది ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు, భూ భారతి చట్టం – యొక్క విధి విధానాలపై తూఫ్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి రైతులకు భూ లబ్ధిదారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టం భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం చేస్తుందనిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం రైతు వేదిక వద్ద భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. అనంతరం భూలబ్ధిదారుల సమస్యలపై సమాధానాల ద్వారా నివృత్తి చేశారు.ఈ సదస్సులలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, కృష్ణా గౌడ్, ఆర్ రమేష్ గౌడ్, లద్దీ పేర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లక్మి నర్సింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేణుకుమార్ డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు, , తదితలు పాల్గొన్నారు.

# రసాభాసగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం తులం బంగారం ఇవ్వాల్సిందే సబితా రెడ్డి డిమాండ్**

**ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం తులం బంగారం ఇవ్వాల్సిందే**

**కందుకూరులో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో**

**మాజీ హెూం శాఖ మాత్యులు ఎంఎల్ఏ పి.సబితా ఇంద్రారెడ్డి**






కందుకూరు,ఏప్రిల్ 17 (నగరనిజం) : ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం తులం బంగారం ఇవ్వాల్సిందేనని మాజీ హెూం శాఖ మాత్యులు ఎంఎల్ఏ పి.సబితా ఇంద్రారెడ్డిడిమాండ్ చేశారు.గురువారం కందుకూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల్లో కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం నేటికీ ఇవ్వలేదని ఆమె దుయ్యబడ్డారు. తమ ప్రభుత్వ ఆయాయంలో కేసీఆర్ ఒక గిరిజన తండాకు వెళ్లి పల్లె నిద్రలో భాగంగా వారి వివరాలు సేకరించి వెళ్లి ఏ రకంగా చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాత ఆయన కొద్ది మేరకు బాధపడి ముందుగా ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన వారికి 50 వేల రూపాయల రూపంలో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని ఆమె గుర్తు చేశారు. అనంతరం బీసీ,మైనార్టీ ఇతర వర్గాలకు చెందిన వారికి సైతం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఒక లక్ష రూపాయల చొప్పున అందరికీ అందజేసిన ఘనత కెసిఆర్ కు చెందినని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో 105 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.అయితే,చెక్కులు అందుకున్న మహిళలు ఒక్క మాటతో అధికారులను ఆశ్చర్యపరిచారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తులం బంగారం హామీ ఏమ్కెందని వేదికపైనే ప్రశ్నలు గుప్పించారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తామని చెప్పిందని గుర్తు చేస్తూ,ఆ హామీని నిలబెట్టుకోవాలని మహిళలు గట్టిగా ప్రశ్నించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని, హామీలను అమలు చేయాలని అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు స్థానిక తహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో సరిత,పిఎసిఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్,మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు కాకి ఇందిరా దశరథ,మహిళా విభాగం అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రసాభాసగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**రసభాసగ చెక్కుల పంపిణీ కార్యక్రమం**

**కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.**

**జోక్యం చేసుకొని నాయకులను కార్యకర్తలను బయటకు పంపించిన ఎమ్మెల్యే సబితారెడ్డి**



కందుకూరు ఏప్రిల్ 17 (నగరనిజం) :కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య కార్యక్రమం ప్రసాద కొనసాగింది.గురువారం కందుకూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే మహేశ్వరం పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,ఉండగా కార్యక్రమంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కొందరు కల్పించుకొని గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమిటని వారు ప్రశ్నించగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కల్పించుకొని మీరు ఇచ్చిన హామీలు సంవత్సరం గడిచిన ఏమైందని నిలదీయడంతో ఒక్కసారిగా పంపిణీ కార్యక్రమంలో వాతావరణం వేడెక్కింది. దీంతో అధికారులు ఒక్కసారిగా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండిపోయారు.బిఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్ కు అనుగుణంగా సభపై మార్కెట్ కమిటీ చైర్మన్ ఉండకూడదని అని వాదించగా కాంగ్రెస్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కూడ ఉండవద్దని వారు వాదించడంతో గందరగోళానికి దారి మళ్ళింది.దీంతో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తల మధ్య చాలా సేపు వాగ్వాదం నెలకొంది.అధికారులు సముదాయించిన ఆయా పార్టీల నాయకులు తలగ్గకపోవడంతో నేరుగా ఎమ్మెల్యే సబితా రెడ్డి కల్పించుకొని ఇది పద్ధతి కాదు అని బిఆర్ఎస్ నాయకులను ఓదార్చి బయటకు వెళ్ళండి అని వారిని పంపించడం జరిగింది. దీంతో చెక్కుల కార్యక్రమం సద్దుమనిగింది. మరికొద్ది క్షణాల్లో కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు నువ్వెంత అంటే నువ్వు ఎంత అన్న వరకు వెళ్లిపోవడంతో ఇది పద్ధతి కాదు అని అధికారులకు ఎమ్మెల్యే ప్రోటోకాల్ పాటించాల్సిందిగా మర్చిపోకూడదని వారికి సూచించడం జరిగింది.కొందరు నాయకులు గతంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడితే మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ ఎంపీపీ వేదికపైన ఉండలేదా అని కొందరు ప్రశ్నించారు.దీంతో కొందరు దానికి అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నంత మాత్రాన తాము ఉండకూడదా అన్న ఉద్వేగాలు నెలకొన్నాయి.కొద్దిమేరకు ఎమ్మెల్యే ప్రశాంతతను నెలకొని ఉండి ఇది పద్ధతి కాదని ఇరువర్గాలకు సముదాయించి తెలపడంతో కార్యక్రమం సజావుగా జరిగింది.దీంతో అధికారులు ఊపిరి పిల్చుకుకున్నారు.

# ధర్మగిరి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**మహా హారతిలో పాల్గొని బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

**భక్తులకు అన్నదనం నిర్వహించిన ధర్మగిరి ట్రస్ట్ సేవా సమితి**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 17(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ధర్మగిరి సాయిబాబా క్షేత్రానికి గురువారంనాడు భక్తులు పోటెత్తారు. హైదరాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కావడంతో మహా హారతిలో పాల్గొన్న భక్తులు ధర్మగిరి సాయిబాబాను దర్శించుకుని తన్మయత్వం పొందారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు ధర్మగిరి సాయిబాబాను కొలుస్తారు. శంషాబాద్ – మామిడిపల్లి రోడ్డులో వెలసిన ధర్మగిరి సాయిబాబా ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతోంది.

### భక్తులకు అన్నదానం నిర్వహించిన ట్రస్ట్ కమిటీ

గురువారం నాడు ధర్మగిరి సాయిబాబా క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ వ్యవస్థాపకురాలు ధరణి మాతా తో పాటు ఆలయ ట్రస్ట్ కమిటీ నేతలు శివ సాయి దత్తు బొప్పనాడు, స్వాతి దత్తు బొప్పనాడు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ధర్మగిరీ క్షేత్రానికి తరలివచ్చిన వందలాది మంది భక్తులు అన్న ప్రసాదంతో కడుపు నింపుకున్నారు.







# ఎన్ని కష్టాలు ఎదురైనా అన్నదానం కొనసాగిస్తాం - శివ సాయి దత్తు బొప్పనాడు

**ధర్మగిరి క్షేత్రంలో తన తల్లి ధరణి మాత ఆశయాన్ని కొనసాగిస్తానని ప్రకటించిన శివసాయి దత్తు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 17(నగరనిజం ప్రతినిధి):జీవితంలో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా సరే ధర్మగిరి క్షేత్రంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ధర్మగిరి క్షేత్రం ఆలయ ట్రస్ట్ కమిటీ నేత శివ సాయి దత్తు బొప్పనాడు స్పష్టం చేశారు. ధర్మగిరి క్షేత్రం వ్యవస్థాపకురాలైన తన తల్లి ధరణి మాత ఆశయాన్ని కొనసాగించడమే తన జీవిత లక్ష్యం అని ఆయన ప్రకటించారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మగిరి క్షేత్రంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు శివ సాయి దత్తు బొప్పనాడు. 25 ఏళ్ల క్రితం తన తల్లి శంషాబాద్ సమీపంలో ధర్మగిరి ఆలయ క్షేత్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాంతాన్ని పవిత్ర పుణ్యక్షేత్రం గా తీర్చిదిద్దడానికి ధరణి మాత చేసిన కృషి ఎనలేనిదని శివ సాయి దత్తు బొప్పనాడు గుర్తు చేసుకున్నారు. శంషాబాద్ వద్ద ధర్మగిరి క్షేత్రానికి శ్రీకారం చుట్టాక లక్షలాదిమంది భక్తులు బాబా దర్శనం కోసం తరలి వచ్చారని చెప్పారు. ధర్మగిరి క్షేత్రంలో ఆలయ ప్రారంభం అయ్యాక ప్రతి గురువారం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించే కార్యక్రమానికి తన తల్లి శ్రీ ధరణి మాత శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆరోజు నుండి నేటి వరకు గడచిన 25 ఏళ్లుగా భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతోందని శివ సాయి దత్తు బొప్పనాడు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తన తల్లి తలపెట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఎన్ని కష్టాలు ఎదురైనా కొనసాగించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి గురువారం 300 నుండి 500 వరకు భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని శివ సాయి దత్తు వెల్లడించారు. అదేవిధంగా ఆదివారం రోజు కూడా ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు.

### అన్నదానానికి భక్తులు చేయూత ఇవ్వాలి

ఒక మహెూన్నత లక్ష్యంతో ధర్మగిరి క్షేత్రంలో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున భక్తుల సహకారం ఎంతైనా అవసరమని శివ సాయి దత్తు బొప్పనాడు అభిప్రాయపడ్డారు. భక్తులు సహకరిస్తే ఈ మహాకార్యాన్ని నిరంతరాయంగా కొనసాగించవచ్చునని చెప్పారు.అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సాయిబాబా ఆశీస్సులతో భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

# బోడుసు శంకర్ యాదవ్ స్వగృహంలో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీశ్రీ మల్లన్న స్వామి కళ్యాణం







అబ్దుల్లాపూర్ మెట్టు/ నగర నిజం: అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని బోడుసు శంకర్ యాదవ్ స్వగృహంలో శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీశ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి నివాసం ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడింది. పూజారుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనంతో పుణ్యఫలాన్ని పొందారు.ఈ సందర్భంగా బోడుసు శంకర్ యాదవ్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబంలోనే ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి ఏడాదీ నివాసం ప్రాంగణంలో కళ్యాణ మహెూత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు అన్నదానం, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వామివారి కళ్యాణం జరిపించడం అనేది ఎన్నో జన్మల పుణ్యఫలం అని పేర్కొన్నారు. భక్తులు విశేషంగా పాల్గొనడం తమకు సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బొడుసు శంకర్ యాదవ్. సాయి యాదవ్. భాను యాదవ్. కొమురర యాదవ్, లక్ష్మీపతి యాదవ్. అశోక్ యాదవ్. అల్లి అయిలయ్య యాదవ్. రమేష్ యాదవ్ మాజీ ఎంపిటిసి చెరుకూరి వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# హయత్ నగర్ బొమ్మలగుడి సమీపంలోని రాజేశ్వరి నగర్‌లో

# అక్షర స్కూల్‌లో ఘనంగా రిఫ్లెక్షన్ డే







హయత్ నగర్/నగరనిజం: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బొమ్మలగుడి సమీపంలోని రాజేశ్వరి నగర్‌లోని అక్షర స్కూల్‌లో రిఫ్లెక్షన్ డే కార్యక్రమాన్ని చైర్మన్ గుజ్జు సత్యం నేతృత్వంలో విద్యా సంస్థ ఆవరణలో ఎంతో ఘనంగా నిర్వహించారు. విద్యా సంవత్సరాంతంలో విద్యార్థులు విద్యలో, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో సాధించిన పురోగతిని చూపించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు దీన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అక్షర స్కూల్ విద్యార్థులు అందించిన నృత్య ప్రదర్శనలు, ఎక్స్ట్రా కరికులం ఆక్టివిటీస్, గ్రాడ్యుయేషన్ సెర్మనీ అన్నీ ఎంతో ఆకట్టుకున్నాయని, పిల్లల్లోని ప్రతిభను వెలికితీయడంలో మేనేజ్‌మెంట్ చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యాబుద్ధులు చిన్ననాటి నుంచే అలవడితే, వారు భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదుగుతారని, చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.అనంతరం స్కూల్ చైర్మన్ గుజ్జు సత్యం మాట్లాడుతూ... తమ విద్యా సంస్థలో విద్యతో పాటు విద్యార్థులకు సంప్రదాయాలపై అవగాహన కలిగించడం, మన పండుగలు, ఇతిహాసాలు, విలువలు నేర్పించడమే ప్రత్యేకతగా కొనసాగుతోందని వివరించారు. ప్రతి విద్యార్థి సమగ్రంగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని, ఇందులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం అందిస్తున్న సహకారం అమూల్యమన్నారు. విద్యను సరదాగా నేర్పే విధానమే తమ స్కూల్‌ను ప్రత్యేకంగా నిలిపిందని గర్వంగా చెప్పారు.ఈ విద్యార్థులు ప్రదర్శించిన సంగీత నృత్యాలు, నాటికలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసాపత్రాలను అందజేసి వారికి మద్దతుగా నిలిచిన టీచర్లు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు పిడికిలి రాజు, బీసీ బడి పొలిటికల్ వర్క్‌షాప్ కార్య నిర్వాహకులు కేవీ గౌడ్, ప్రిన్సిపాల్ డైరెక్టర్ జే. వెంకటేష్, డైరెక్టర్ అరవింద్ బాబు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టైప్-5 డయాబెటిస్!

**కొత్త రకం మధుమేహాన్నిఅధికారికంగా గుర్తించిన ఐడీఎఫ్**

**పోషకాహార లోపంతో బాధపడే టీనేజర్లు, యువతకు ముప్పు**




న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీ: టైప్ 5 డయాబెటిస్.. కొత్త రకం మధుమేహం ఇది. సన్నగా, పోషకాహార లోపంతో బాధపడే టీనేజర్లకు, యువతకు ఈ డయాబెటిస్ సోకుతుంది. అనేక దశాబ్దాల తర్వాత దీనిని అధికారికంగా గుర్తించారు. అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య (ఐడీఎఫ్) బ్యాంకాక్‌లో నిర్వహించిన ప్రపంచ మధుమేహ కాంగ్రెస్‌లో టైప్ 1, టైప్ 2 డయాబెటిస్‌లకు భిన్నమైన, పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహానికి గుర్తింపునిచ్చి, టైప్ 5 డయాబెటిస్‌గా నామకరణం చేశారు. డాక్టర్ మెరిడిత్ హాకిన్స్ పరిశోధనల ఫలితంగా దీనిని ప్రత్యేక క్యాటగిరీగా గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2–2.5 కోట్ల మంది టైప్–5 డయాబెటిస్‌తో బాధపడుతున్నట్టు అంచనా. వీరిలో అత్యధికులు ఆసియా, ఆఫ్రికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందినవారే.

### ఏమిటీ టైప్-5 డయాబెటిస్?

టైప్ 5 డయాబెటిస్‌ను పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహం అని పిలుస్తారు. ఇది ముఖ్యంగా బాల్యంలో సన్నగా, సుదీర్ఘ కాలం పోషకాహార లోపంతో జీవించినవారికి సోకుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు సంబంధించినది. కానీ టైప్ 5 డయాబెటిస్ పాంక్రియాస్ దయనీయంగా ఉండటం వల్ల వస్తుంది. అనేక సంవత్సరాలపాటు పోషకాహారం లేకపోవడం వల్ల సోకుతుంది. ఈ వ్యాధి సోకినవారికి తగినంత ఇన్సులిన్‌ను తయారు చేయడం కష్టంగా ఉంటుంది. బ్లడ్ సుగర్ లెవెల్స్‌ను నియంత్రించడానికి ఇన్సులిన్ హార్మోన్ దోహదపడుతుంది. అయితే, టైప్ 2 డయాబెటిస్ రోగుల మాదిరిగా కాకుండా, టైప్ 5 డయాబెటిస్ రోగుల శరీరాలు ఇన్సులిన్‌కు స్పందించే తీరు బాగానే ఉంటుంది. దీనివల్ల టైప్ 1, టైప్ 2 డయాబెటిస్‌లకన్నా టైప్ 5 డయాబెటిస్ భిన్నమైనదిగా గుర్తింపు పొందింది. టైప్ 5 డయాబెటిస్ రోగుల్లో చాలా మందికి ఇన్సులిన్ ఇంజెక్షన్ల అవసరం ఉండకపోవచ్చు. వీరికి ఓరల్ మెడిసిన్స్‌తోనే చికిత్స చేయవచ్చు. దీనివల్ల అల్పాదాయ పరిస్థితుల్లో చికిత్స అందుబాటులో ఉంటుంది.

### 1950లలోనే గుర్తించినా

%పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహాన్ని మొదట 1950లలోనే గుర్తించినప్పటికీ, అంతర్జాతీయ పరిశోధనల్లో దీనికి అంత ప్రాధాన్యం దక్కలేదు. 1985లో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని ప్రత్యేక క్యాటగిరీగా వర్గీకరించింది. అయితే కానీ 1999లో ఈ క్యాటగిరీని ఉపసంహరించింది. పోషకాహార లోపం లేదా ప్రొటీన్ కొరత వల్ల మధుమేహం వస్తున్నట్లు తెలిపే ఆధారాలు లేవని చెప్పింది. 2010లో డాక్టర్ హాకిన్స్ గ్లోబల్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటుచేసి, దీనిపై పరిశోధనలు జరిపారు. 2022లో ఆమె బృందం జరిపిన అధ్యయనంలో పోషకాహార లోప మధుమేహానికి ఆధారాలు గుర్తించారు.

# రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం -రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్-

**రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పై ఈడి చార్జిషీట్ దాఖలకు నిరసనగా హైదరాబాద్ లో కాంగ్రెస్ ఆందోళన ఈడి కార్యాలయం ముందు ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేష్ లిలోతియా తో కలిసి ఆందోళనలో పాల్గొన్న జెల్లపల్లి నరేందర్**






రాజేంద్రనగర్, ఏప్రిల్ 17(నగరనిజం ప్రతినిధి): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకుల పై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్ ఆరోపించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక వారిని రాజకీయంగా అణగదొక్కడానికే నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో ఈడి చార్జిషీట్ దాఖలు చేసిందని నరేందర్ విమర్శించారు. సోనియా గాంధీ తో పాటు, రాహుల్ గాంధీ పై ఈడి చార్జిషీట్ దాఖలకు నిరసనగా అధిష్టానం ఆదేశాల మేరకు గురువారం నాడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆందోళనా కార్యక్రమాలు చేపట్టింది. ఈ మేరకు హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన ప్రదర్శనలో ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేష్ లిలోతియా తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ పాల్గొన్నారు. హొంమంత్రి అమిత్ షా డౌన్ డౌన్ అంటూ ప్లే కార్డులు పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన జెల్లపల్లి నరేందర్.... నేషనల్ హెరాల్డ్ పత్రిక విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా సోనియా గాంధీ తో పాటు పార్లమెంటులో విపక్ష నేత రాహుల్ గాంధీ పై ఈడీ చేత చార్జిషీట్ దాఖలు చేయించిందని మండిపడ్డారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక పథకం ప్రకారం కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయిస్తూ వేధిస్తోందని విమర్శించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక వారిని రాజకీయంగా అణగదొక్కడానికే ఈడిచేత తప్పుడు కేసులు నమోదు చేయించారని నరేందర్ ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు విషయంలో తక్షణమే రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పై నమోదు చేసిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని నరేందర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందువల్లనే మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ తో పాటు విపక్ష పార్టీలకు చెందిన నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తోందని ఆయన విమర్శించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చౌటుప్పల్ ఏప్రిల్ 17 (నగర నిజం) : పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మసీదు గూడెం ,నక్కలగూడెం,పెద్ద కొండూరు,ఏ ఎం సీ చౌటుప్పల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు కలిసి ప్రారంభించారు.సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంలో తాలు, పెద్ద, రాళ్లు,రంగు మారిన ధాన్యం లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు.రైతులు పంట నమోదు చేసుకొని వారు సంబంధిత గ్రామ ఏ ఈ ఓ లను సంప్రదించి తమ పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింకు లేని వాళ్ళు ఆధార్ సెంటర్లో ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు చేసుకోవాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ,ఆధార్ జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించగలరని తెలిపారు.అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో సివిల్ సప్లై నుంచి వచ్చిన నూతన తాలుపట్టే మిషన్ ను ఏ ఎం సీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ,సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,ఎం అర్ ఓ హరికృష్ణ లు కలిసి రైతుల సమక్షంలో ప్రారంభించారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,ఏ ఎం సీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్స్ ధూర్కకృష్ణ ,గుండెబోయిన రూపమ్మమల్లయ్య, డైరెక్టర్స్ కాటేపల్లి నవీన్,పబ్బు శ్రీకాంత్ ,గజ్జెల కృష్ణమూర్తి,మాజీ జెడ్పిటిసి పెద్దింటిబుచ్చిరెడ్డి ,మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,పబ్బు రాజు గౌడ్, గిరకంటి నిరంజన్ గౌడ్,మాజీ సర్పంచ్ లు వాకిటి భూపాల్ రెడ్డి ,బద్దం పాండు రెడ్డి, సుర్వి మల్లేష్ పాశం, సంజయ్ ,గుండు మల్లయ్య అలమశిపేట్ కృష్ణ,మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య,మాజీ ఎంపిటిసి కొండల్ రెడ్డి,జక్కడి జయేందర్ రెడ్డి, యాస బుచ్చిరెడ్డి, యాస అశోక్ రెడ్డి, బక్క శ్రీనాథ్, కొత్త పర్వతాలు , ఢిల్లీ మాధవరెడ్డి, బోయ దేవేందర్,సుర్వి నరసింహ, సుర్కంటి రాంరెడ్డి,ముప్పిడి శ్రీనివాస్, వెలుగ రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కే.భాస్కర్,సందగల్ల విజయ ,బాబా షరీఫ్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, షాదీ ఖానా చైర్మన్ కరీం, రామాలయ చైర్మన్ బొబ్బిల్ల మురళి,మోదుగల రమేష్ గౌడ్, దేరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుర్కంటి శంకర్ రెడ్డి, ఢిల్లీ శంకర్ రెడ్డి, ఏఈఓ కృష్ణ, దాబెరా ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల పాలిట వరం కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్, 17 ఏప్రిల్ 2025 తూప్రాన్ లింగారెడ్డి గార్డెన్లో నిర్వహించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అవగాహన సదస్సు ప్రారంభానికి ముందుభూభారతి నూతన చట్టంపై రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూములపై రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ పటిష్టమైన నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చినట్లు ఆయన వివరించారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్కరు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ మాత చట్టం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించినట్లు తెలిపారు. భూమాత చట్టం ద్వారా ప్రజలకు వేగంగా సేవలందించేందుకు ఈ ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో దాదాపు 70 నుండి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు పరిష్కరించడానికి అవకాశం కలిగిందని తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని, కేవలం సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కరించడానికి అవకాశం ఉందని, ఈ నూతన చట్టం ద్వారా వచ్చే పిర్యాదు ఆధారంగా ఆర్డిఓ, కలెక్టర్ ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా అయితే ఆధార్ కార్డు ఉందో భూములకు ప్రభుత్వం భూదార్ కార్డు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సేవలు కూడా ఈ చట్టం ద్వారా అందించేందుకు అవకాశం కల్పించారని స్పష్టం చేశారు. పెండింగ్ సమస్యలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జరుగుతున్న అవగాహన సదస్సుల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టంపై సమగ్ర అవగాహన రావాలని ఆయన సూచించారు. ఈ చట్టం ద్వారా జరుచేయనున్న పాసు బుక్కులో భూ మ్యాపి కూడా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, జడ్పీ సీఈఓ , తాసిల్దార్, సంబంధిత రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం చేస్తుంది కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్, బ్యూరో/ నగర నిజం: మనహోరాబాద్ : 17 ఏప్రిల్–2025 తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మక కార్యక్రమం, భూభారతి చట్టం – 2025, అవగాహన సదస్సు , గురువారం మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం, రెవిన్యూ అవగాహన సదస్సు లో ముఖ్య అతిధులు గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి,ఎండిఓ కృష్ణమూర్తి, ఈ.ఈ పంచాయతీరాజ్ నరసింహులు, పి.ఎ.సిఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెంట గౌడ్ ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. భూ భారతి, రెవిన్యూ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ' రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల, ఉపముఖ్యమంత్రి వర్యులు, రెవిన్యూ శాఖ మాత్యులు సందేశాన్ని, వక్షువల్ ద్వారా రైతులు వీక్షించడం జరిగింది ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు, భూ భారతి చట్టం – యొక్క విది విధానాలపై తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి రైతులకు భూ లబ్ధిదారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టం భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం రైతు వేదిక వద్ద భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. అనంతరం భూలబ్ధిదారుల సమస్యలపై సమాధానాల ద్వారా నివృత్తి చేశారుఈ సదస్సులలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, కృష్ణా గౌడ్, ఆర్ రమేష్ గౌడ్, లద్దీ పేర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేణుకుమార్ డిప్యూటీ తాసిల్దార్ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు, , తదితలు పాల్గొన్నారు,

# న్యాయవాదులపై దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ కోర్టు ముందు నిరసన



చౌటుప్పల్ ఏప్రిల్ 17 (నగర నిజం) : చౌటుప్పల్ బారసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట కోర్టు న్యాయవాది అయిన ఎం. కిషోర్ అడ్వకేట్ మీద ప్రైవేటు వ్యక్తుల దాడిని ఖండిస్తూ చౌటుప్పల్ కోర్టు ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి మాట్లాడుతూ రోజురోజుకీ న్యాయావాదుల మీద దాడులు పెరిగిపోతున్నాయని వెంటనే న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల మీద దాడులు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, కోశాధికారి జల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, లేడీ రిప్రజెంటేటివ్ జ్యోతి,కార్యవర్గ సభ్యులు ఖయ్యూం పాషా, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, తాడూరి పరమేష్, శ్రీశైలం,కానుగు వెంకటయ్య, గర్దాస్ రాఘవేంద్ర ,భరత్ చంద్ర, మేడి సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది



మేడ్చల్ /నగరనిజం: మేడ్చల్ నియోజకవర్గంలోని ముడుచింతలపల్లి మండల పరిధిలో ఉన్న ఉద్దెమర్రి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు విష్ణు దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది.ఈ జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ సీనియర్ నాయకుడు ఉద్దెమర్రి నర్సింహా రెడ్డి పాల్గొన్నారు. ఆలయ చైర్మన్, ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి వారు రెండు రాజగోపురాలు, పుష్కరిణి, నిరాలి మండపం, పుష్కర ఘాట్ వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ ఉద్దెమర్రి ఆలయ అభివృద్ధి కోసం చైర్మన్, ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఆడెప్ ఉమా మహేశ్వరీ, ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూభారతి చట్టం

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**తల్లితో బిడ్డకు బంధం అయితే భూమితో రైతుకు అనుబంధం**

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**అమాయక ప్రజలు మోసపోకుండా ఉండేందుకే భూభారతి**

**భూభారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు**

**దేశ చరిత్రలో మొదటిసారిగా 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన కాంగ్రెస్**

**భూ సమస్యల సులభతర పరిష్కారానికి**



నాంది : జిల్లా కలెక్టర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 నగర నిజం:భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. రైతులు తమ సొంత అవసరాలు ఆడపిల్లల పెళ్లిళ్ల ఖర్చుల నిమిత్తం వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకోవడానికి గత ధరణి-2020 తో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని ఆయన అన్నారు. గతంలో 18 లక్షల ఎకరాల భూమిని, ప్రభుత్వ స్థలాలతో పాటు వారికి నచ్చే విధంగా మార్చేసి పార్ట్-బి పేరుతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు. ధరణి ఇబ్బందులను గుర్తించి తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న మాటకు కట్టుబడి రైతులకు , అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రోజుకు రెండు మండలాల చొప్పున అధికారులు పర్యటించి భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు శిథిలావస్థలో ఉన్న పరిగి తాసిల్దార్ నూతన కార్యాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణ పనులు చేపట్టాల్సిందిగా మంత్రి తెలిపారు.శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారా ఈ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ పుట్టిన రోజు నాడే భూ భారతి అమలులోకి రావడం నిజంగా గొప్ప విషయం. తల్లితో బిడ్డది బంధం అయితే భూమితో రైతుది అనుబంధం అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు భూమితో రైతు అనుబంధాన్ని దూరం చేయడానికి ధరణి అనే మాయను తీసుకువచ్చారని, వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని అన్నారు. గ్రామాలలో కుటుంబాల మధ్య, అన్నాతమ్ముళ్ళ మధ్య చిచ్చు పెట్టించి వారి మధ్య విభేదాలను సృష్టించారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామి ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న అనుబంధం అర్థమవుతుందని ఆయన అన్నారు.భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయన్నారు. ధరణితో రైతుల గుండెల్లో రైళ్ళు పరిగెడితే భూ భారతితో రైతులు గుండెల మీద చేయి వేసుకుని హాయిగా నిద్రపోవచ్చని ఆయన అన్నారు.హైదరాబాద్ దగ్గర ఉండడంతో మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళినా భూముల రేట్లు కోట్లలో ఉన్నాయి. అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుంది. భూ భారతితో మీ భూములకు 100 శాతం భద్రత ఉంటుంది. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయి. సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేశారని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారని, మీకు ఇంకా అనుమానాలు ఉంటే రెవెన్యూ అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని స్పీకర్ రైతులకు సూచించారు. రైతుల సంక్షేమంతో పాటుగా దేశ రక్షణ విషయంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారు చొరవ చూపారు. ఇదే పూడూరు మండలం రామగుండం అటవీ ప్రాంతంలో లో నావీ రాడర్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వ పాలకులు కేంద్రం నుండి నష్టపరిహారం డబ్బులు తీసుకుని తరువాత మాట మార్చితే ముఖ్యమంత్రి ముందుకొచ్చి దేశ రక్షణ మన ప్రాధాన్యత అని భూమిని ఇచ్చి రాడర్ స్టేషన్ కు శంఖుస్థాపన చేయించారని ఆయన అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని దేశ చరిత్రలో మొదటి సారిగా 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు.ఈ సందర్భంగా శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి, శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బయ్యాని మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూనే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. భూ భారతి ద్వారా కొత్త ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తీసుకొని వచ్చి భూ సమస్యలు సులభతర పరిష్కారానికి నాంది వేయడం శుభ పరిణామని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లు భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్లు భరత్ గౌడ్, లక్ష్మీనారాయణ లతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగోల్ జెడ్పిఎచ్ఎస్‌లో వార్షికోత్సవంలో ఉప్పల



నాగోల్ / నగర నిజం: జెడ్పిఎచ్ఎస్ నాగోల్ లో వార్షికోత్సవం: విద్యార్థులకు ప్రేరణనిచ్చిన ఉప్పల శ్రీనివాస్ గుప్తజిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల నాగోల్ లో గురువారం జరిగిన వార్షికోత్సవంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మకంగా మాట్లాడారు.విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చేలా ప్రయత్నించాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఉత్తమ పౌరులుగా ఎదగాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి మీద ఉందన్నారు. విద్యార్థులను సజ్జన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.విద్యా రంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. చదువుల్లో మరియు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎల్బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీఐ సూర్య నాయక్, స్కూల్ చంద్రశేఖర్ అజాద్, సత్యనారాయణ గౌడ్, కన్న గౌడ్, చిరంజీవి గౌడ్, రవి కుమార్, హెడ్ మిస్ట్రెస్ లక్ష్మీ దేవి, ఉపాధ్యాయుడు రవి కుమార్, కట్టా ఏశ్వరయ్య, స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎకో టూరిజంపై వేగంగా అడుగులు

**పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు**

**అటవీ శాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం**

**తెలంగాణ సెక్రటేరియట్‌లో హరిత నిధి రివ్యూ సమావేశం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 నగర నిజం : తెలంగాణలో ఎకో టూరిజంపై వేగంగా అడుగులు వేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. విదేశీయులను కూడా ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని సూచించారు. దీనికి సంబంధించి అటవీ, టూరిజం, పరిశ్రమల శాఖలతో కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు కీలకమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. గురువారం తెలంగాణ సచివాలయంలోని అటవీ మంత్రి శాఖ పేషిలో 'తెలంగాణ హరిత నిధి' రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్(వైల్డ్ లైఫ్) ఏలూ సింగ్ మేరు, డాక్టర్ సువర్ణ(క్యాంపా), సీసీఎఫ్ డాక్టర్ జి. రామలింగం(సోషల్ ఫారెస్టు), డాక్టర్ బీమా నాయక్, డాక్టర్ ప్రభాకర్,(సీసీఎఫ్), పలు జిల్లాల డీఎఫ్ఓలు, ఆర్థిక శాఖ సహా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో హరితనిధి వినియోగంపై సమగ్ర చర్చించారు. నర్సరీలను ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం, నీళ్లు పోయడం, సంరక్షించడం, మొక్కల లెక్కలు తేల్చడం, పచ్చదనంపై అవగాహన పెంచే కార్యక్రమాలు, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ వంటి అవసరాలకు మంత్రి సురేఖ ప్రత్యేక సూచనలు చేశారు. 2024-25 హరిత నిధి బడ్జెట్, 2025-26 బడ్జెట్ మీద మంత్రి అనుమతులను అధికారులు స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి, మన రాష్ట్రం పట్ల చాలా సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఏమైనా పెండింగ్ అంశాలు ఉంటే త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫారెస్ట్ ఫైర్స్ మీద కూడా సమావేశంలో చర్చ జరగ్గా వాటిని తగ్గించేందుకు ప్రస్తుతం అవలంభిస్తున్న విధానాలపై మంత్రి ఆరా తీశారు. వీటిపై రానున్న రోజుల్లో మరింత శాస్త్రీయంగా ముందుకు వెళ్ళేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలురాష్ట్రంలో వానరాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఒకసారి వనాలను వీడిన వానరాలు మళ్ళీ అడవి బాట పట్టవని, అందువల్ల వాటి కోసం కొన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. హరిత నిధిలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలలో ఇచ్చే మొక్కల్లో ఎక్కువగా వానరాలు తినే మొక్కలు అందజేయాలని సూచించారు. దాని వల్ల వాటిని సంరక్షించినట్టు అవుతుందని చెప్పారు. ఈ విషయంపై సమగ్రంగా నివేదికలు తయారు చేసుకోని ముందుకు వెళ్ళాలని అన్నారు.

# త్వరలోనే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజాదర్శన యాత్ర

**ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కే బి శ్రీధర్**




న్యూ డిల్లీ ఏప్రిల్ 17 (నగరనిజం న్యూ స్)ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ,పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో త్వరలోనే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజా దర్శన యాత్ర చేపట్టి ప్రజల్లో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలో ఐక్యత భావాన్ని పెంచే విధంగా అలాగే మరీ ముఖ్యంగా ఓటు యొక్క విలువని తెలియపరిచే విధంగా సదస్సులు నిర్వహిస్తూ రానున్న ఎలక్షన్స్ లో మంచి నాయకులను ఎన్నుకోవాలని సంకల్పముతో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ నారగోని ప్రకటించారు ఢిల్లీలోని అంబేద్కర్ భవన్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించి నఅనంతరం మాట్లాడుతూ కలిసి వచ్చే పార్టీలన్నిటిని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీతో సహా నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ కూటమి గా ఏర్పరచుకొని ప్రజల్లోకి వెళ్ల నున్నట్లు తెలిపారు పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ నారగోని తెలిపారు మొదట అన్ని రాష్ట్రాల కు అధ్యక్షులను వేసిన తరువాత జాతీయ స్థాయిలో సభను ఏర్పాటు చేసుకొని ప్రజా దర్శన యాత్ర తేదీని ప్రకటించ నున్నట్లు తెలిపారు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ సెల్వరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగేష్ క్షేత్ర పాల్ ఢిల్లీ అధ్యక్షుడు అర్ మోహన్ సింగ్ జమ్మూ కాశ్మీర్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ అధికార ప్రతినిధి పూజా శర్మ పంచ సూత్రాల కమిటీ జాతీయ అడ్వైజర్ వికాస్ శర్మ మేధావుల విభాగం జాతీయ అడ్వైజర్ సుధాకర్ గుప్త జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జావేద్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ నాయకులు సూర్యనారాయణ సలీం పాషా సాంబశివరావు శంకర్ రాజు స్వామి రాజ్యాధికారపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం వసతి గృహాలు,గురుకులాల్లో పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి -కలెక్టర్



మెదక్ బ్యూరో నగర నిజం,మనోరబాద్ 17 2025ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలోపరిశుభ్రత తో పాటు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో పాటు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం మనోరాబాద్ మండలం కూచారం కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీలో ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ.ఈ నరసింహులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.కేజీ.బీవీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలోని వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మినరల్ వాటర్ అందుబాటులో ఉందా?మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా ?అంటూ ప్రశ్నించారు. విద్యార్థినుల సానుకూల సమాధానం వ్యక్తం చేయడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల కేర్ తీసుకోవడం జరుగుతుందని విద్యార్థినిలకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం అందుతుందన్నారు. నాణ్యమైన గుణాత్మక విద్య అందించి విద్యార్థినులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు.

# హిమోఫిలియా జన్యు సంబంధమైన వ్యాధి

**ప్రపంచ హిమోఫీలియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ**

**జిల్లా వైద్యాధికారి వై వెంకట్ రావణ**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 నగర నిజం : హిమోఫిలియా వ్యాధి ఒక జన్యు సంబంధమైన వ్యాధి అని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరవణ అన్నారు. గురువారం నాడు కొత్త గడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీని ప్రారంభించినారు. ఈ సందర్భంగా డాక్టర్ వై వెంకట్ రావణ మాట్లాడుతూ హిమోఫిలియా వ్యాధి ఒక జన్యు సంబంధమైనది. ఇది వంశపారంపర్యంగా సంక్రమించవచ్చు అని ఆయన అన్నారు.హిమోఫిలియా జబ్బు ఉన్న వారిలో రక్తం గడ్డకట్టే స్వభావం తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు.కాబట్టి గాయాలైనప్పుడు లేదా ప్రమాదాలు జరిగినప్పుడు అధికంగా రక్తస్రావం జరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి హిమోఫెలియా కేసులను గుర్తించి సకాలములో వైద్య సేవలు అందించాలని, ఆరోగ్య విద్య బోధించాలని, వ్యాధి లక్షణాలను గురించి వివరించాలన్నారు. అంతేకాకుండా ప్రజలకు ప్రస్తుత వేసవికాలంలో వడదెబ్బ, ఎండ తీవ్రతల నుంచి రక్షణ గురించి వివరించాలని, ఎన్ సి డి కార్యక్రమము గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమములో డా. నిరోషా ఎన్ సి డి ప్రోగ్రా అధికారిని, డా. బుచ్చిబాబు డిఐఓ,కొత్త గడి వైద్యాధికారిని,డాక్టర్ కృపాలత, డిప్యూటీ డెమో వి.శ్రీనివాసులు, మహేష్ , రేణు కుమార్ జయరాముడు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు మరియు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జాడలేని ఉద్యానవన అధికారులు

**ఉదయం 11:15 నిమిషాలైనా తలుపులు తెరుచుకొని ఆర్టికల్చర్ కార్యాలయం**

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ శూన్యం**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 నగర నిజం :వికారాబాద్ జిల్లా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మండల హార్టికల్చర్ కార్యాలయం గురువారంనాడు ఉదయం 11:15 నిమిషాలు అయినా కానీ ఆర్టికల్చర్ కార్యాలయం యొక్క తలుపులు తీర్చుకోలేదని కార్యాలయానికి వచ్చిన పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అధికారులు ప్రభుత్వ ఆఫీసు కార్యాలయ సమయం అయినా కానీ కనీసం అటెండర్ కూడా అందుబాటులో లేకపోవడం విడ్డూరకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఈ విధంగా జరిగితే జిల్లా పరిధిలో ఉన్న మండలా పరిస్థితి ఏంటని ప్రశ్నించారు...? సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ విధంగా సమస్యలు నెలకొంటున్నాయా, ప్రభుత్వ కార్యాలయం సమయపాలన పాటించడంలో ఈ ఆలస్యం ఎందుకు వహిస్తున్నారో సంబంధిత శాఖ అధికారులే పర్యవేక్షించాలని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్టికల్చర్ కార్యాలయంలో సమయానుకూలంగా కార్యాలయ సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# విద్యార్థులకు పెట్టవలసిన ఆహారం పారబోత

**పాఠశాల ఆవరణలో కుప్పలుగా ఉన్న ఆహారం**

**వీళ్లు విద్యార్థులు..? లేక కార్మికులు..?**

**విద్యార్థుల చేత ఆహారం పారబోయిస్తున్న ఉపాధ్యాయులు**

**చివరికి కోతులు తింటున్నాయి**

**పరిశుభ్రంగా ఉండవలసిన పాఠశాల చుట్టూ అపశుభ్రంగా ఉన్న పట్టించుకోని అధికారులు**

**నిద్ర వ్యవస్థలో ఉన్న సంబంధిత అధికారులు**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 నగర నిజం : ఆహారము లేక చాలామంది పస్తులున్నటువంటి సందర్భాలు కూడా కోకోలలు కానీ ఓ చోట మాత్రం ఆహారాన్ని విద్యార్థిల చేత నేలపై చల్లించడం విడ్డూరకరం. పూర్తి వివరాలలోకి వెళితే వికారాబాద్ పట్టణ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్న విషయం మనందరికీ తెలిసిందే అన్నారు. వికారాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కొరకు ఆహారం మధ్యాహ్న భోజనం సరిపడా ఆహారము వస్తుందా లేక ఎక్కువగా ఆహారం వస్తుందో తెలియదు కానీ విద్యార్థులు తినంగా మిగిలిన ఆహారాన్ని చాలా మటుకు విద్యార్థుల చేత మోపించి ప్రహరీ గోడ ఆవరణలోనే ఆహారాన్ని నేలపాలు చేయడం చాలా విడ్డూరకరమన్నారు. పాఠశాల ఆవరణలో ఆహారము కుప్పలుగా ఉన్న జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి నెల ఉంటె సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. మారుమూర గ్రామంలో ఇటువంటి పరిస్థితి నెలకొంది అనుకుంటే ఆశ్చర్యపోవాలి కానీ, జిల్లా కేంద్రంలోని సంబంధిత అధికారులు ఉన్న పట్టణంలోనే ఇటువంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని పలువురు పేర్కొన్నారు. పర్యవేక్షించవలసిన సంబంధిత అధికారులు నిద్ర వ్యవస్థలో ఉండటం వల్లే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పాఠశాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రభుత్వం వైపు ప్రయత్నం చేస్తూ ఉంటే ఈ పాఠశాలలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు పరిశుభ్రంగా ఉన్న పాఠశాల ఆవరణను అపరిశుభ్రంగా చేయటం విడ్డూరకర మన్నారు. ఆహారం మిగిలితే ఇతరులకు ఇవ్వాలి లేదా చెత్త బండిలో వేసి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల చేత పనులు చేయించడం ఎంతవరకు సరి అయిందో సంబంధిత అధికారులే ఆలోచించాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం: ఏప్రిల్ 17, ( నగర నిజం ప్రతినిధి ) : ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పద్మశ్రీ వనజీవి దరిపల్లి రామయ్య ప్రకృతి ప్రియులు మరియు పర్యావరణ పరిరక్షణకు ఎనలేని కృషి చేసిన మహనీయులు. కోటి మొక్కలు నాటి పచ్చదనం వ్యాప్తికి పాటుపడ్డారు. "వృక్షో రక్షతి రక్షితః" అనే నినాదం ద్వారా ప్రతి ఒక్కరికి పర్యావరణం పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు అని వన జీవి గురించి గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, రూరల్ నాయకులు మద్దెల విజయ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ గజ్జెల వెంకన్నని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం: ఏప్రిల్ 17, ( నగర నిజం ప్రతినిధి ):పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రములో ఇటీవల ఖమ్మం జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ గా నియమితులైన గజ్జెల వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ లు మామిడి వెంకన్న వంగవీటి నాగేశ్వరరావు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,వీరబాబు,కాశీబోయిన మల్లయ్య,ధనవత్ హరి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలం పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం హర్షణీయం

**నేలకొండపల్లి లో జరిగిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



ఖమ్మం: ఏప్రిల్ 17, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలోని శ్రీ వాసవి భవన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకోచ్చిని ధరణి పోర్టల్ రైతులకు ఉపయోగపడలేదన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా రాహుల్ గాంధీ ధరణి పోర్టల్ రద్దు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు.. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తీసుకు వచ్చామని చెప్పారు.. భూభారతి చట్టంతో రైతులకు సంబంధించి సమస్యల పరిష్కారం సులువుతుందని అన్నారు, గతంలో ధరణి చట్టంలో ఇలాంటి అవకాశం లేక కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేది కాగా కొత్త చట్టం ద్వారా ప్రతి డిసెంబర్లో గ్రామ రికార్డును ముద్రిస్తారన్నారు.. భూభారతి చట్టం అమలుకు నేలకొండపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం హర్షనీయన్నారు.. భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శ్రీజ,అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి,ఆర్.డి.ఓ.నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఆరోహన్ టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం: ఏప్రిల్ 17, ( నగర నిజం ప్రతినిధి ):ఈ నెల 25వ తేదీన స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్ ఆరోహన్-2025 కు సంబంధించిన పోస్టర్ మరియు థీమ్ సాంగ్ను గురువారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని పేర్కొన్నారు.'కల్చరల్' తో పాటుగా టెక్నికల్ ఈవెంట్లు ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. డ్యాన్స్, సాంగ్స్, స్కిట్స్, ఫ్లాష్ మాబ్లతో పాటు ట్రేజర్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, మీమ్ కంటెస్ట్ మరియు షార్ట్ ఫిల్మ్ లలో పోటీలను నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.కళాశాలలో నిర్వహించబోతున్న ఫెస్టు ఆరోహన్ అనే టైటిల్ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా,జి. రాజ్ కుమార్ తెలిపారు. పేరుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్ స్వాగత కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకుల కోలహలం మధ్య నృత్యాలతో ఆహ్వారం పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు





ఖమ్మం: ఏప్రిల్ 17, ( నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వీడ్కోలు వేడుకలు ఎం బి గార్డెన్స్ నందు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ కుతుంబాక సునీల్ కుమార్ డైరెక్టర్ కుటుంబరావు పాల్గొని ప్రసంగించారు . భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశించారు. విద్యార్థులు వారి గమ్యాన్ని చేరుకోవడానికి మంచి ఫలితాలు సాధించాలని కోరారు . ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొన్న విద్యార్థి మల్సూర్ నీ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు . అనంతరం పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్ లు అందించారు . కార్యక్రమంలో విద్యార్దులు సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తించారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు సురేష్ , సీతారాములు అధ్యాపకులు జయప్రద భద్రం చంద్రశేఖర్ రాజేష్ శ్రీనివాస్ సౌమ్య జ్యోతి నాగమణి ఉమా శంకర్ ఉపేందర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు .

## అక్షిత ముందుగా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు,



**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఏప్రిల్ 17 (నగరనిజం) (రిపోర్టర్ శ్రీను) తుమ్మన్ పల్లి, దత్తు నర్సమ్మ చిన్న కూతురు బర్తే కోటి కాంతుల చిరునవ్వుతో భగవంతుడు నీకు నిండు నూరేళ్లు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను నువ్వు ఎల్లప్పుడు హాయిగా నవ్వుతూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు అక్షిత**

# అంతిమ సంస్కారాలకు వెస్సో ట్రస్ట్ సహాయం




హైదరాబాద్ ఏప్రిల్17. హైద్రాబాద్ మీర్పేట్ కు చెందిన గృహిణి ఆల్లోజు నిర్మల భర్త సత్యం చారి(43) చెక్క పని చేసుకుంటూ రోజువారి వేతనంతో కుటుంబాన్ని పోషించేవారు. పది రోజుల క్రితం అతను తీవ్ర అస్వస్థతకు గురికాగా ఉస్మానియా హాస్పిటల్ లో వైద్యం జరుగుతుండగానే శివైక్యం చెందారు. వారి కుటుంబం అంత్యక్రియలకు కూడా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని స్థానిక నాయకులు వెస్సో ట్రస్ట్ కు తెలియజేయగా, ట్రస్టులు స్పందించి ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ ఈ పుణ్య కార్యక్రమానికి మరియు ఇటువంటి అంత్యక్రియల కార్యక్రమాలకు వెస్సో ట్రస్ట్ ద్వారా పేద కుటుంబాలకు ఇతోధికంగా ఆర్థిక సహాయం చేస్తున్న గౌరవ దాత కొచెర్ల సూర్య భాస్కర రావు ఏజిఎమ్ బి ఎస్ ఎన్ ఎల్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సీతారాంపేట్ హనుమాన్ దేవాలయ కమిటీని ఎన్నిక చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, బుయ్యని శ్రీనివాస్ రెడ్డి లకు ధన్యవాదాలు

**ఆలయ నూతన చైర్మన్ డి. భీమ లింగం...**



**నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 17 :::: వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని సీతారాంపేట్ హనుమాన్ దేవాలయ నూతన కమిటీని ఎన్నిక చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆర్బిఓఎల్ సిఇఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డికి హనుమాన్ దేవాలయ నూతన చైర్మన్ డి. భీమలింగం, కమిటీ డైరెక్టర్లు విశ్వనాధ్, ఎం నర్సింలు, మంజుల, బి నర్సింలు అందరూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో దేవాలయ కమిటీగా నియమించినందున దేవాలయ అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.**

నగరనిజం



## మామిడిపళ్ళ కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్

**భార్యను మెడికల్ ఎగ్జామ్ కోసం మొయినాబాద్ తీసుకెళ్లి ఇంటికి తిరిగి వెళ్తుండగా ప్రమాదం**

**ప్రాణాలతో బయటపడ్డ భార్య**

**శంషాబాద్ సమీపం లోని పెద్ద షాపూర్ మామిడి తోట వద్ద ఘటన**









రాజేంద్రనగర్, ఏప్రిల్ 17(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్ద విషాదం చోటు చేసుకుంది. మామిడిపళ్ళ కోసం ఆశపడి తోటలోకి వెళ్లిన ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కరెంట్ షాక్ తో దుర్మరణం చెందాడు. మృతుడు రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం కు చెందిన కర్రి చేతన్ రెడ్డి (26) గా పోలీసులు గుర్తించారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ లోని పెద్ద షాపూర్ వద్ద గురువారం నాడు చోటు చేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రాహీంపట్నం ప్రాంతానికి చెందిన చేతన్ రెడ్డి (26) తన భార్య రౌతు బిందు ను లా ఎగ్జామ్ నిమిత్తం గురువారం నాడు బైక్ పై తీసుకొని మొయినాబాద్ లోని భాస్కర్ లా కాలేజ్ కు వెళ్లాడు. ఈ మేరకు పరీక్ష అయి పోవడంతో భార్య బిందు ను తీసుకొని శంషాబాద్ మీదుగా ఇబ్రహీంపట్నం కు బయలుదేరాడు. అయితే శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్దకు రాగానే మార్గమధ్యంలో గోనెల యాదయ్య కు సంబంధించిన మామిడి తోట కనిపించడంతో మామిడిపళ్ళ కోసం బైక్ ఆపాడు. ఈ మేరకు భార్యను బైక్ వద్ద నిల్చోబెట్టిన చేతన్ రెడ్డి... మామిడిపళ్ళ కోసం గోడ దూకి లోనికి ప్రవేశించాడు. అయితే మామిడి తోట లోని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు కాలికి తగలడంతో కరెంట్ షాక్ తో అక్కడికక్కడే కుప్పకూలాడు చేతన్ రెడ్డి. అయితే మామిడిపళ్ళ కోసం గోడ దూకి వెళ్లిన భర్త చేతన్ రెడ్డి ఎంతకు రాకపోవడంతో భార్య లోనికి తొంగి చూసింది. అయితే ట్రాన్స్ఫార్మర్ వద్ద విగత జీవిలా పడి ఉన్న భర్తను చూసి కన్నీరు మున్నీరుగా విలపించింది భార్య బిందు. సమాచారం అందుకున్న వెంటనే శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తదితర పోలీసు సిబ్బంది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. భార్య బిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

## హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఎంఐఎం హోర్డింగా...?

**భగ్గుమంటున్న హిందుత్వ వాదులు**

**హనుమాన్ దేవాలయం ప్రాంగణం నుండి కమర్షియల్ హోర్డింగు లను తొలగించాలని హిందుత్వవాదుల డిమాండ్**

**పార్టీలకు అతీతంగా ఏకమవుతున్న హిందుత్వ వాదులు**




రాజేంద్రనగర్, ఏప్రిల్ 17(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో మజ్లిస్ పార్టీకి చెందిన భారీ హోర్డింగు ను ఏర్పాటు చేయడం పట్ల హిందుత్వవాదులు మండిపడుతున్నారు. డబ్బుల కోసం ఆశపడి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో కమర్షియల్ హోరింగులు ఏర్పాటు చేయడమేంటని పలువురు హిందుత్వ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా ఏకమై హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోర్డింగులను వ్యతిరేకించాలని నిర్ణయించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద పురాతన హనుమాన్ దేవాలయం ఉంది. అయితే హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో అధికారులు అడ్డగోలుగా హోర్డింగులకు అనుమతులు ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ హనుమాన్ దేవాలయం స్థలంలో నెలకొల్పిన హోల్డింగ్ పై మజ్లిస్ పార్టీకి చెందిన భారీ ఫ్లెక్సీ వేయడం వివాదాస్పదంగా మారింది. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లులు అమలులోకి తెచ్చిన నేపథ్యంలో ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మజ్లిస్ పార్టీ ఈనెల 19న చలో దారుసలాం అనే నినాదంతో భారీ బహిరంగ సభను నిర్వహించ తలపెట్టింది. ఇందుకు సంబంధించిన భారీ ఫ్లెక్సీ ని శంషాబాద్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలోని హోర్డింగ్ పై ఏర్పాటు చేశారు. ఇది చూసిన శంషాబాద్ హిందుత్వవాదులు అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో మజ్లిస్ పార్టీకి చెందిన భారీ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయడానికి ఎలా అనుమతి ఇస్తారంటూ హిందుత్వవాదులు మండిపడుతున్నారు. ఈ విషయంలో అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే హనుమాన్ దేవాలయ ప్రాంగణం నుండి హోర్డింగులను పూర్తిగా తొలగించేలా అధికారులపై ఒత్తిడి తేవాలని హిందుత్వవాదులు నిర్ణయించారు.

## గ్రామకంఠం ఓపెన్ స్థలంలో నిర్మాణాలు చేపట్టకుండా పండుగలకు వాడుకోవచ్చు

**ఎమ్మార్వో గౌతమ్ కుమార్**

మొయినాబాద్, ఏప్రిల్ 17 (నగర నిజం) : గ్రామ కంఠాలలో ఉన్న ఖాళీ స్థలాన్ని అన్ని వర్గాల ప్రజలు వాడుకోవచ్చని మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్ తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవిన్యూలోగల గ్రామంకంఠం స్థలంలో క్రిస్టియన్ వర్గానికి చెందిన వారు నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని అడ్డుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. గురువారం ఇదే విషయమై ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో గౌతమ్ కుమార్ లకు ఈస్టర్ పండుగ ప్రాముఖ్యత మేరకు గ్రామకంఠం స్థలాన్ని వాడుకుంటామని తెలుపడంతో అనుమతినిచ్చినట్లుగా తెలిసింది.

## 4వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి



హైదరాబాద్ ఏప్రిల్ 17. నెల బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు 3 సంవత్సరాల ఇంటి అద్దె బిల్లుల, ఒక సంవత్సరం కరెంట్ బిల్లుల చెల్లించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో ఆర్. కృష్ణయ్య మరియు బి.సి నేతలు చర్చలురాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్/ మెడిసిన్/ పీజీ/ డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 4వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని, 5 నెల బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, 3 సంవత్సరాల ఇంటి అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లుల చెల్లించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మరియు బృందం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమాగ్య ను కలిసి చర్చలు జరిపాడు. ఈ ప్రతినిధి వర్గంలో నీల వెంకటేష్, అంజి, గొరిగి మల్లేశ్, సతీశ్, రాజేందర్, అనంతయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడిసిన్, డిగ్రీ, పిజి కోర్సులు చదివే ఎసిసి/ఎస్టి/బిసి/ మైనారిటీ విద్యార్థులకు పీజు మినహాయింపు స్క్రీము ప్రవేశ పెట్టింది. అంటి కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగా యుంది. కానీ ప్రభుత్వం సకాలంలో బడ్జెటు విడుదల చేయకపోవడంతో గత 3 సంవత్సరాలుగా నాలుగు శాఖలలో కలిపి 4,000 కోట్ల బకాయిలు పేరుక పోయాయి. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివ బిసి/ఈబిసి/ఎస్సీ/ఎస్టి విద్యార్థుల 4,000 కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారు చేస్తున్నారన్నారు

## ఆదరణ సేవలు అభినందనీయం

**మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ**

**వ్యవస్థకు దిక్సూచిలా ఆదరణ ఫౌండేషన్ మాజీమంత్రి బాబు మోహన్**

**నిస్వార్థంగా నిరంతర సేవలో ఆదరణ ఫౌండేషన్: కవి గాయకుడు జయరాజ్**

**ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుగా ఆదరణ: డాక్టర్ యోబు**

**అందరి సహకారంతో ఆదరణను మరింత విశ్వవ్యాప్తం చేస్తాం:**

**ఆదరణ ఫౌండేషన్ అధినేత అరిగెల రఘునాథ్ బాబు**




కూకట్ పల్లి ఏప్రిల్ 17,(నగర నిజం ప్రతినిధి నగేష్) : ఆదరణ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆదరణ ఫౌండేషన్ 22వ వార్షికోత్సవ సమావేశం జేఎన్టీయూ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిస్వార్థంగా సేవలందిస్తూ ఇతర స్వచ్ఛంద సంస్థలకు దిక్సూచిలా ఉండడం హర్షణీయమన్నారు. మాజీ మంత్రి బాబు మోహన్ మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు అరిగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ సమాజానికి సేవలు అదించాలన్న సదుద్దేశంతో 2003లో ఆదరణ ఫౌండేషన్ స్థాపించి నిరుపేదలకు సేవలందిస్తున్నామని తమకు సహకరించిన అధికారులకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి పి బాబు మోహన్ మాట్లాడుతూ 22 ఏళ్లుగా ఆదరణ ఫౌండేషన్ స్వచ్ఛందంగా సమాజానికి సేవలందించడం అంటే వ్యవస్థకు దిక్సూచి అని అన్నారు. ఆదరణ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. నిమ్స్ ఆర్ యం ఓ డాక్టర్ మార్త రమేష్ మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ ద్వారా అభాగ్యులకు అనాథలకు నిస్వార్థంగా సేవలందించడం అందులో వైద్య సేవలు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ నిజమైన నిరుపేదలకు, అనాథలకు అండగా ఉంటూ ఆదరణ ఫౌండేషన్ సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపుతూ నిరంతరం ఆదరణ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ అధ్యక్షత వహించారు. ఆదరణ ఫౌండేషన్ 22వ వార్షికోత్సవ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులకు అవార్డులు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భగవాన్ స్వచ్ఛంద సంస్థ అధినేత పి.ఎస్.ఆర్.కే భగవాన్, ఐఆర్ఎస్ అధికారి రైల్వే డైరెక్టర్ సంజీవరావు డాక్టర్ చిన్నబాబు, సినీనటి శివపార్వతి, కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, టిఆర్ఎస్ నాయకులు నపారి చంద్రశేఖర్, కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ పిడికిటి గోపాల్ చౌదరి, టిడిపి నాయకులు అట్లూరి దీపక్, జూరీ కమిటీ చైర్మన్ ఇమ్మానియేల్, అవార్డు గ్రహీతలు, డాక్టర్ కమలాకర్ రావు, కొమురవెల్లి శ్రీనివాస్, ఆదరణ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మేరీ జోన్స్, సభ్యులు అనిషా, సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం -2025 తో రెవెన్యూ సమస్యలు సత్వర పరిష్కారం: టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

**భూ భారతి చట్టం 2025 తో రెవెన్యూ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణ : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**



మెదక్ బ్యూరో/ నగర నిజం: తేదీ:17-04-2025గురువారం, సంగారెడ్డి జిల్లా.భూభారతి తో రైతుల సమస్యలు ఎక్కడికి అక్కడ పరిష్కారం. భూభారతి ఆర్ వో ఆర్ చట్టం 2025 ద్వారా రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. రైతులకు భూభారతి ఆర్వో ఆర్ చట్టం 2025 పై అవగాహన సదస్సును గురువారం సదాశివపేట మండలానికి చెందిన రైతుల కు పట్టణంలోని దుర్గా ఫంక్షన్ హాల్ లోనూ, కొండాపూర్ మండలానికి సంబంధించిన భూభారతి అవగాహన సదస్సును మల్కాపూర్ శివారులోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమాలకి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అవగాహన సదస్సులో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి సందేశాన్ని రెవెన్యూ అధికారులు చదివి వినిపించారు . అనంతరం ముఖ్య అతిథులు గా హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వం జై జవాన్ జై కిసాన్ నినాదంతో ముందుకెళ్తున్నది అన్నారు మన దేశ రక్షణ కోసం సైనికులు ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు.దేశ ప్రజలకు ఆహార అందించడం కోసం ఎండ, వానలకు లెక్క చేయక రైతులు పాడిపంటలు పండించి మనకు ఆహారాన్ని అందిస్తున్నారని మనదేశ ఆర్థిక ప్రగతిలో రైతుల భాగస్వామ్యం మరువలేనిది అన్నారు. అలాంటి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన లోప భూయిష్టమైన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల ఇబ్బందులను శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు తీసుకొచ్చి అధికార వికేంద్రీకరణ జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు తెస్తూ ఏప్రిల్ 14వ తేదీన భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 20 25 ను అమల్లోకి తీసుకువచ్చింది అన్నారు. ఈ చట్టం ద్వారా రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ భూభారతి 2025 చట్టం ద్వారా రైతుల సమస్యలు ఎక్కడికి అక్కడ పరిష్కారమయ్యేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు గతంలో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కు, సిసిఎల్ఏ కు వెళ్లేవారు. కానీ నూతన చట్టంలో ఎక్కడికక్కడ సమస్య పరిష్కరించేలా నూతన చట్టం రూపొందించినట్లు తెలిపారు.ఎక్కడైనా తప్పు జరిగితే కోర్టుకు వెళ్లి సమయం వృథా చేసుకోకుండా పై అధికారులకు అప్పీలు చేసుకునే అవకాశం రైతులకు నూతన చట్టం ద్వారా కలిగిందన్నారు. భూ పరిపాలనలో ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం వల్ల అనేక మార్పులువచ్చాయన్నారు. ముఖ్యంగా రెవెన్యూ వ్యవస్థలో అధికార వికేంద్రీకరణకు నూతన చట్టందోహదపడుతుందన్నారు. ఒక రిజిస్ట్రేషన్ లేదా పౌతీ చేయాలంటే సంబంధిత అర్జీదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు సర్వే మ్యాప్ గ్రామస్థాయిలో విచారణ లాంటి కార్యక్రమాలు భూభారతిలో ఉండడం వల్ల తప్పులు జరిగే అవకాశం తగ్గిందన్నారు. దీంతో భూ పరిపాలనలో పారదర్శకత ఏర్పడుతుందన్నారు. ఈ నూతన చట్టం వల్ల సాదా బైనామాల సమస్య పరిష్కరించవచ్చన్నారు. ఏప్రిల్ 2014 ముందు ఉన్న సాదా బై నామాలను రెగ్యులరైజ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే వెసులుబాటు నూతన ఆర్ఓఆర్ చట్టం వల్ల ఏర్పడిందన్నారు. ఈ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను భూభారతి చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, పౌరసరఫల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ ప్రభు మార్కెటింగ్ చైర్మన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉమా, ఎంపీడీవో లక్ష్మి, స్థానిక సదాశివపేట తహసిల్దార్ సరస్వతి, కొండాపూర్ తహసీల్దార్ అశోక్, మండల రెవెన్యూ అధికారులు, పి ఎ సి ఎస్ చైర్మన్ లు, వ్య వసాయ అధికారులు రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు.



మెదక్ బ్యూరో/ నగర నిజం: ఏప్రిల్ 17, 2025: ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్ ముఖ్య వక్తగా పాల్గొని, భూభారతి చట్టం యొక్క కీలక అంశాలను వివరించారు.ఈ సదస్సులో భూభారతి చట్టం యొక్క ముఖ్యాంశాలు, ఆర్ఓఆర్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, భూధార్ కార్డులు, ఈ చట్టం ఏ భూములకు వర్తిస్తుంది, ఇంటి స్థలాల హక్కుల రికార్డు వంటి అంశాలపై రైతులు మరియు ప్రజా ప్రతినిధులకు విస్తృతంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తమ సందేహాలను, సలహాలను విన్నవించగా, అధికారులు ఓపికతో సందేహాలను నివృత్తి చేస్తూ, సలహాలను స్వీకరించారు. ఈ సదస్సు రైతులకు భూభారతి చట్టం గురించి సమగ్ర అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సదానందం, డిపిఓ దేవకిదేవి, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఈడీకి వ్యతిరేకంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నిరసన

**నాంపల్లి ఈడి కార్యాలయం ముట్టడికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన కూకట్పల్లి కాంగ్రెస్ నేతలు**




కూకట్పల్లి ఏప్రిల్ 17,(నగర నిజం ప్రతినిధి) :నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ చార్జ్షీట్‌లో చేర్చిన ఘటనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టింది.
ఈ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ వద్ద మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సమీకరమయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈడీ ఆఫీసు ముట్టడికి కార్యకర్తలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీలను బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షాలను అణచివేసేందుకు బీజేపీ అవి జేబు సంస్థలుగా మారుస్తోందని మండిపడ్డారు. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కూకట్‌పల్లి నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈడి డౌన్ డౌన్, మోడీ డౌన్ డౌన్, అమిత్ షా డౌన్ డౌన్ నినాదాలు చేస్తూ నాంపల్లి ఈడీ కార్యాలయంపై ముట్టడికి బయలుదేరారు. ఈ నిరసనలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నేతలు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దుం భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామకంఠం ఓపెన్ స్థలంలో నిర్మాణాలు చేపట్టకుండా పండుగలకు వాడుకోవచ్చు

## - ఎమ్మార్వో గౌతమ్ కుమార్ -

మొయినాబాద్, ఏప్రిల్ 17 (నగర నిజం) : గ్రామ కంఠాలలో ఉన్న ఖాళీ స్థలాన్ని అన్ని వర్గాల ప్రజలు వాడుకోవచ్చని మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్ తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవిన్యూలోగల గ్రామంకంఠం స్థలంలో క్రిస్టియన్ వర్గానికి చెందిన వారు నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని అడ్డుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. గురువారం ఇదే విషయమై ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో గౌతమ్ కుమార్ లకు ఈస్టర్ పండుగ ప్రాముఖ్యత మేరకు గ్రామకంఠం స్థలాన్ని వాడుకుంటామని తెలుపడంతో అనుమతినిచ్చినట్లుగా తెలిసింది.

# వ్యాస్ మోడల్ హై స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ సెరిమోనీ









అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 17 (నగరనిజం): పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు కనకదుర్గ నగర్ రోడ్ నెంబర్ 3 లో గల వ్యాస్ మోడల్ హైస్కూల్లో వార్షికోత్సవ వేడుకలు, గ్రాడ్యుయేషన్ సెరిమోనీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పడమటి సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దవాళ్లను గౌరవించాలని సదుద్దేశంతో నానమ్మ తాతయ్యలకు పాదపూజ చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నేటి రోజుల్లో కుటుంబాల విచ్చిన్నమై కుటుంబ సభ్యుల మధ్య బంధాలు తెగిపోతున్నాయని, పిల్లలకు తల్లిదండ్రులు నానమ్మ తాతయ్యలు గొప్పతనం తెలియాలని, వారు భౌతికంగా ఉన్నా లేకున్నా పిల్లల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు పడమటి సాయి రెడ్డి, ప్రిన్సిపల్ పడమటి సత్యవాణి, ఇన్చార్జి విశాఖ సంఘ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వనస్థలిపురంలోని ఎద్దు గానుగ నూనె స్టోర్ లో సహజ సిద్ధమైన హెయిర్ ఆయిల్ లభ్యం






వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురం పరిధి గణేష్ టెంపుల్ సమీపంలో ఎస్బిఐ రోడ్ లో గ్రీన్ బకెట్ బిర్యానీ ఎదురుగా నిర్వాహకులు వసంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎద్దు గానుగ నూనె స్టోర్ లో ఎలాంటి కెమికల్స్ మిశ్రమాలు లేకుండా సహజ సిద్ధంగా తయారుచేసిన హెయిర్ ఆయిల్ అందుబాటు ధరల్లో లభిస్తుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు వసంత్ రెడ్డి మాట్లాడుతూ మా వద్ద హెయిర్ లాస్ అయ్యే వాళ్ళకి వెంట్రుకలు పెరగడానికి సహజ సిద్ధంగా ప్రకృతి వనమూలికలతోని తయారు చేయబడిన హెయిర్ ఆయిల్ లభిస్తుందని అన్నారు. కాగా ఈ ఆయిల్ ను ఎలా తయారు చేసామన్న, వాటికి సంబంధించిన మూలికలు ఏంటో ఈ వీడియోలో వివరించినట్లు తెలిపారు. దీంతోపాటు మేము అన్ని రకాలైన స్వచ్ఛమైన సహజమైన వంట నూనెలు, ఆర్గానిక్ రైస్, ఆర్గానిక్ కందిపప్పు, ఆర్గానిక్ మినప్పప్పు, ఆర్గానిక్ పసుపు, కొబ్బరి, వేరుశనగ, కుసుమ, నువ్వులు, ఆవాలు, విప్ప, అవిసె గింజలు, ఆముదం, అడవి తేనె, నాటు ఆవు నెయ్యి సుచి శుభ్రతతో మంచి రుచితో లభిస్తాయని అన్నారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు తమ రుచులను ఆహ్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9391383467, 9030666959 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# మమతా బెనర్జీ తక్షణమే రాజీనామా చేయాలి : డా. వై. రాజ్ కుమార్ డిమాండ్.



నాగోల్/నగర నిజం : పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడులు అరికట్టలేని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని తక్షణమే రాజీనామా చేయాలని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా.వై.రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మమతా బెనర్జీ నిర్వహించిన బహిరంగ సభలో హిందువులపై దాడులను ఉసిగొలిపే విధంగా ముస్లింలు రెచ్చగొట్టడం సిగ్గుచేటు అన్నారు. ముర్షిదాబాద్ లోని హిందువులు మానప్రాణాలు కాపాడడం కోసం వలస వెళ్లడం బాధాకరమన్నారు. దాడులకు పాల్పడుతున్న సంఘవిద్రోహ శక్తులను ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు..

NN
NEWS
నగరనిజం

నగరనిజం

18 శుక్రవారం,ఏప్రిల్,2025

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

## 18ఏప్రిల్

ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమయంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇతర బిజెపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యానాలు గమనిస్తే 2028 నాటికి ఈ రాజ్యాంగాన్ని కొనసాగిస్తారా? మౌలిక మార్పులు చేస్తారా? అనే చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన ఒక సమావేశంలో ప్రధాన మంత్రి స్వయంగా 'ఈ పదేళ్లు మీరు చూసినది ట్రైలర్ మాత్రమే, అసలు సినిమా కాబోయే కాలంలో చూస్తారు' అపటం అనేక అనుమానాలకు తావిస్తున్నది. రాబోయే కాలంలో రాజ్యాంగ మార్పులు ఉంటాయనే అంశం ఆయన మాటల్లో ధ్వనించింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకుడు అనంత కుమార్ హెగ్గే మాట్లాడుతూ బిజెపికి ఎన్నికలలో 400 స్థానాలు లభిస్తే లౌకిక విధానాన్ని రాజ్యాంగం నుంచి తొలగించడంతో పాటు రాజ్యాంగాన్ని సమూలంగా మార్పులు చేస్తామని చెప్పటం బిజెపి, సంఘపరివార్ ఆలోచనా విధానాన్ని తెలుపుతున్నది.

### సర్వోన్నతమైన భారత రాజ్యాంగం

**ఐస్. లక్ష్మణరావు గ్రానివిల్లే ఆస్టన్ భారత రాజ్యాంగాన్ని భారత జరుగుతున్నది.**

భారత రాజ్యాంగ పరిషత్ దాదాపు 3 సంవత్సరాల పాటు కృషి చేసి రాజ్యాంగాన్ని రూపొందించింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆధ్వర్యంలో ముసాయిదా కమిటీ 60 రాజ్యాంగాలను తులనాత్మక అధ్యయనం చేసి రూపొందించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న ఆమోదించింది. భారతదేశంలోని 'భిన్నత్వాన్ని కాపాడవలసిన బాధ్యత రాజ్యాంగంపై వున్నదని డాక్టర్ అంబేద్కర్ 75 ఏళ్ల క్రితమే పేర్కొన్నారు. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు ప్రజల చిరకాల స్వప్నం'గా వర్ణించాడు. రాజ్యాంగ నిర్మాతలు పీఠికలో రాజ్యాంగ లక్ష్యాలను, ఆదర్శాలను పొందుపరచటమే కాక ప్రాథమిక హక్కులను రాజ్యాంగం మూడవ భాగంలో, ఆదేశిక సూత్రాలను రాజ్యాంగం నాల్గవ భాగంలో చేర్చారు. ప్రాథమిక హక్కుల ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, ఆదేశిక సూత్రాల ద్వారా సంక్షేమ రాజస్థాపన జరగాలనీ అంబేర్కర్ ముసాయిదా కమిటీ సభ్యులు భావించారు. గత 75 ఏళ్లుగా దాదాపు 105 రాజ్యాంగ సవరణల ద్వారా, ఆ రాజ్యాంగంలో అనేక మార్పులు, చేర్పులు జరిగినప్పటికీ భారతదేశ 'భిన్నత్వాన్ని కాపాడడంలో, దేశ సమగ్రత కొనసాగటంలో రాజ్యాంగం ముఖ్య పాత్ర పోషించింది. ఇప్పుడి రాజ్యాంగంపైనే దాడి

### మౌలిక స్వరూపానికి ముప్పు

1973లో ప్రఖ్యాతి చెందిన కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు జస్టిస్ వై.వి. చంద్రచూడ్ నాయకత్వాన గల ధర్మాసనం రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని' (బేసిక్ స్ట్రక్చర్) వివరించింది. గత 5 దశాబ్దాలుగా కేశవానంద భారతి కేసు ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని వివరిస్తూ "ఫెడరలిజం, సెక్యులరిజం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, స్వతంత్ర న్యాయవ్యవస్థ' మొదలగు అంశాలను పేర్కొన్నది. గత 50

### ఏప్రిల్ 14 బి.ఆర్.అంబేద్కర్ జయంతి

ఏళ్లుగా సుప్రీంకోర్టు అనేక తీర్పులలో 'మౌలిక స్వరూపాన్ని' తిరిగి పేర్కొన్నది. ఇప్పుడు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ముప్పు ఏర్పడే పరిస్థితులను నరేంద్ర మోడీ ప్రభుత్వం సృష్టిస్తున్నది.

### రాజ్యాంగ వ్యవస్థలపై దాడి

గత పదేళ్లుగా రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తూ, వాటిని నిర్వీర్యం చేయటానికి ప్రయత్నం జరుగుతున్నది. మాంటెస్క్యూ ప్రతిపాదించిన అధికార పృథక్కరణ ప్రకారం కార్యనిర్వాహక వర్గం, శాసన నిర్మాణ శాఖ, న్యాయశాఖలు వేటి పరిధిలో అవి పని చేస్తూ, స్వతంత్రంగా వుంటూ సమన్వయంతో పని చేస్తూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి. కానీ ఆచరణలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్యనిర్వాహకవర్గం ఆధిక్యత ధోరణి కనబరుస్తూ శాసన నిర్మాణ శాఖకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పార్లమెంట్ సమావేశాలు సక్రమంగా నిర్వహించకపోవడం, సమావేశాల కు ప్రధాని ఎక్కువ రోజులు హాజరు కాకపోవటం, పార్లమెంట్ సమావేశాలు అవుతుండగా ప్రధాన మంత్రి విదేశీ పర్యటనలకు వెళ్లడం జరుగుతున్నది. పార్లమెంట్లో




బిల్లులపై సమగ్ర చర్చ జరగడం లేదు. మూడు వ్యవసాయ చట్టాలు ఆమెదించిన తీరే దీనికి నిదర్శనం. బిల్లులను సెలక్ట్ కమిటీలకుగాని, స్టాండింగ్ కమిటీలకు గాని నివేదించటం లేదు.అనేక రాజ్యాంగ సంస్థలను తదు చెప్పుచేతలలో పెట్టుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యాంగంలో 324వ నిబంధన ప్రకారం నియమించే ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషనర్లను నియమించే ప్రక్రియను ఇటీవల పూర్తిగా మార్చు చేసి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియామక కమిటీ నుంచి తొలగిస్తూ చట్టసవరణ చేశారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకం, కంట్రోలర్ ఆడిటర్ జనరల్ నియామకాలలో సంఘ్ పరివార్ భావజాలం వున్నవారిని నియమిస్తున్నారు. యు.జి.సీ, ఎన్.సి.ఇ.ఆర్.టి వంటి విద్యాపరమైన సంస్థలన్నీ తమ స్వయం ప్రతిపత్తిని డా.బి.ఆర్.అంబేద్కర్ 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున మాట్లాడుతూ... 'భారతదేశంలో భిన్నత్వాన్ని పరిరక్షించటానికి, భిన్న జాతుల, మతాల, కులాల, ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు పరిరక్షించటానికి అనేక చరలు చేయటం వలనే రాజ్యాంగ రచనకు మూడు సంవత్సరాలు పట్టిందని పేర్కొన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటానికి ఈ నాటి పాలకులు పూనుకున్నారు. రాబోయే ఎన్నికలలో 400 స్థానాలు సంపాదించి, రాజ్యాంగాన్ని, మౌలిక స్వరూపాన్ని పూర్తిగా మారే ఉద్దేశంలో వున్నారు. వీటిని ఎదుర్కోవాలంటే రాబోయే ఎన్నికలలో మతతత్వ శక్తుల ఓటమికి పౌరసమాజం నుంచి మేధావులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ప్రజలు కృషి చేయాల్సి వుంది. ఈ కృషి జరిగి రాజ్యాంగాన్ని సంరక్షించుకోవటమే డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.కోల్పోయాయి.

### సామాజిక న్యాయం అవసరం లేదా?

రాజ్యాంగ నిర్మాతలు పీఠికలో ప్రజలందరికీ 'సామాజిక న్యాయం' జరగాలని పేర్కొన్నారు. దీని కోసం రాజ్యాంగంలో అనేక బంశాలు పొందుపరిచారు. రాజ్యాంగం 3,6 షెడ్యూళ్లలో గిరిజనుల కోసం అనేక రక్షణలు కల్పించారు. షెడ్యూల్డ్ ప్రాంత ప్రజలకు అనేక హక్కులు ఇచ్చారు. రాజ్యాంగంలోని 16వ భాగంలో షెడ్యూల్ కులాలకు, తెగలకు, వెనకబడిన తరగతులకు రాజకీయ, విద్య, ఉద్యోగాలకు సంబంధించిన రిజర్వేషన్లు కల్పించారు. మండల్ కమిషన్ నియామకం కూడా కాలంలో ఈ నిబంధనల ప్రకారమే జరిగింది. కాని గత పదేళు సిద్ధాంతంగా బిజెపీ నాయకులు, సంఘ్ పరివార్ నాయకులు చేస్తున్న ప్రకటనలను గమనిస్తే సామాజిక న్యాయానికి, రిజర్వేషన్లకు ఎంత వ్యతిరేకులో అర్థం అవుతుంది. మనువాద ఆధారిత రాజ్యాంగం ఉండాలన్నది వారి లక్ష్యం, దేశంలో అనేక ప్రాంతాలలో మైనారిటీలు, దళితులపై దాడులు జరుగుతున్నాయి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడటమేకాక, ఆందోళనలకు మద్దతు ఇస్తున్నారు. మణిపూర్లో గత సంవత్సర కాలంగా కుకీలు-మెయితీల మధ్య రిజర్వేషన్ల పేరుతో మణిపూర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా చిచ్చురాజేశాయి. మణిపూర్లో ఇప్పటికి ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. శతాబ్దాలుగా కొనసాగిన అణచివేతను సరిదిద్దటానికి సామాజిక న్యాయాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఒక ప్రధానమైన అంశంగా భావించబట్టి, తరువాతి కాలంలో రిజర్వేషన్ అమలుకు అనేక రాజ్యాంగ సవరణలు చేశారు. బిజెపి ఆలోచనా విధానం సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా వున్నది. స్వరూపంలో భాగమని పేర్కొన్నది. రాజ్యాంగ నిర్మాతలు 25 నుంచి 28 వరకు నిబంధనలలో ప్రజలకు మత స్వేచ్ఛను కల్పించారు. 29,30 నిబంధనల ద్వారా మైనారిటీలు తమ విద్య, భాష, సంస్కృతిని అభివృద్ధి చేసుకోవటానికి అవకాశాలు కల్పించారు. ప్రపంచంలో ఆధునిక రాజ్యాలన్నీ లౌకికరాజ్యాలే. లౌకిక విధానం లేకుండా ఏ దేశంలోనైనా ప్రజాస్వామ్య విధానం కొనసాగడు. మత రాజ్యాలన్నింటిలో ప్రజాస్వామ్యం లేకపోవటం అనేక దేశాలలో గమనించవచ్చు. భారత దేశాన్ని 'హిందూ మత ఆధిక్యత (హిందుత్వ) గల రాజ్యంగా మార్చాలన్న సంఘపరివార్ ఆలోచనా విధానం, అందువల్ల లౌకికవాదాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు.

భారతదేశంలో 5 వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో ఉమ్మడి సంస్కృతి రూపుదిద్దుకున్నది. హిందూ మతం ఇస్లాం, క్రైస్తవం, బౌద్ధం, జైనం, సిక్కు, పార్సీ మొదలగు మతాలు, ఆచారాలు, సాంప్రదాయాలతో భారతీయ జీవన విధానం రూపొందింది. బ్రిటీష్ పాలకులు 1857 తిరుగుబాటు తరువాత హిందూ-ముస్లిం ఐక్యతను సహించలేకపోయారు. 'విభజించు పాలించు' సిద్ధాంతంతో హిందూ-ముస్లింది మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టించి, మతపరమైన విభేదాలు ప్రోత్సహించారు. ముస్లింలీగ్, హిందూ మహాసభతదితర సంస్థలు ఏర్పడటానికి బ్రిటిష్ పాలకుల విధానాలే కారణం. ఈ విభజనే క్రమంగా పెరిగి 1947లో దేశవిభజనకు దారి తీయటం చరిత్ర సాక్షిగా మన కళ్ల ముందున్న సత్యం. సంఘ పరివార్ బ్రిటీష్ పాలకుల వలె ప్రజలలో మతపరమైన విభజన తేవటానికి జమ్మూకాశ్మీర్కు 370వ ఆర్టికల్ రద్దు. రామాలయ నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలు, మొదలగు వాటిని ముందుకు తెచ్చింది. ఇప్పుడు ఏక పౌరస్మృతి అమలు గురించి మాట్లాడటం కూడా మతపరమైన విభజనకే, లౌకికవాదాన్ని పరిరక్షించుకోవటమే భారత ప్రజల సమైక్యతకు ఆబంబనగా ఉంటుంది.

### లౌకిక విధానం వద్దంటున్న సంఘ్ పరివార్

బిజెపి సంఘ్ పరివార్ విధానాలు లౌకిక విధానానికి విరుద్ధం. రాజ్యాంగంలో 'లౌకిక' (సెక్యులర్) అనే పదం ఉండటం వారికి అసలు నచ్చటం లేదు. రాజ్యాంగం రూపొందించినప్పుడు పీఠికలో 'లౌకిక' అనే పదం లేదని, 1976లో 42వ రాజ్యాంగం సవరణంతో చేర్చారని, దానిని తొలగించాలని, లౌకిక విదానం వద్దని వారు డిమాండ్ చేస్తున్నారు. 1973లో కేశవానంద భారతి కేసులో, 1994లో ఎస్.ఆర్. బొమ్మై వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా 'లౌకికవాదం' భారత రాజ్యాంగ మౌలిక

### న్యాయ వ్యవస్థపై ఒత్తిడి

గత పదేళ్లుగా న్యాయ వ్యవస్థపై ఒత్తిడి పెంచి, న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీయటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. కొలీజియం సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తుల నియామకాలలో జోక్యం చేసుకుని తమకు అనుకూలమైన న్యాయమూర్తుల నియామకాలు జరిగే విధంగా ఒత్తిడి తెస్తున్నది. కొన్ని సందర్భాలలో కొలీజియం చేసే సిఫార్సులను ఆమోదించకుండా సంవత్సరాల తరబడి

పెండింగ్లో ఉంచుతున్నది. తదుకు అనుకూలమైన తీర్పులు చెప్పిన న్యాయమూర్తులను వారి పదవీకాలం పూర్తయిన వెంటనే వేరే ఉన్నత పదవులలో నియమిస్తున్నారు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వెంటనే జస్టిస్ రంజన్ గొగోయ్ను రాజసభ సభ్యుడిగా పంపటం దీనికి పెద్ద ఉదాహరణ రంజన్ గొగోయ్ అనేక కేసులలో మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు చెప్పారు. న్యాయవ్యవస్థ ఒత్తిడిలో ఉన్నది. జాతీయ న్యాయ నియామకాల కమిషనన్ను రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటు చేసి. న్యాయమూర్తుల నియామకాలు జరపవలసి ఉన్నది.

### రాష్ట్రాల హక్కులకు విఘాతం

గత దశాబ్ద కాలంలో భారత సమాఖ్య ఒత్తిడికి గురవుతున్నది. రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించి వేస్తున్నది. అధికార విభజనలో రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలపై కూడా కేంద్రం చట్టాలు చేస్తూ రాష్ట్రాల అధికారాలపై దాడి చేస్తున్నది. పార్లమెంటు ద్వారా కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలను చేయటం దీనికి పెద్ద ఉదాహరణ రైతాంగ ఉద్యమం ద్వారా మాత్రమే చట్టాలను ఉపసంహరించుకున్నది. జి.యస్.టి ద్వారా రాష్ట్రాలు సుమారు 3 లక్షల కోట్లు నష్టపోయాయి. పదిహేనవ ఆర్థిక సంఘం సిఫార్సులు కూడా కేంద్రానికి అనుకూలంగా ఉన్నాయి. అనేక రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలను, తమకు అనుకూలంగా లేకపోతే గవర్నర్ల ద్వారా ఇబ్బందులు పెడుతున్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్, రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయకపోవడంతో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లవలసి వచ్చింది. రాష్ట్రాలలో భిన్నమైన రాజకీయ పార్టీలు గెలుపొంది అధికారంలో ఉండటం కేంద్రంలోని ?? ప్రభుత్వం సహించలేకపోతున్నది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రివాలు అరెస్ట్ చేసి జైలుకు పంపించటమే దీనికి పెద్ద ఉదాహరణ. 'ఇండియా' బ్లాక్ ఏర్పడటాన్ని బిజెపి సహించలేకపోతున్నది. ఫెడరలిజంలో భిన్నమైన పార్టీలు అధికారంలో ఉండటం సహజమనే విషయం వారికి నచ్చటం లేదు.

### ఏమి జరగాలి?

డా? బి.ఆర్.అంబేద్కర్ 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజున మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్యాన్ని పరిరక్షించటానికి, భిన్న జాతుల, మతాల, కులాల, ప్రాంతాల ప్రజల ప్రయోజనాలు పరిరక్షించటానికి అనేక చర్చలు చేయటం. వలనే రాజ్యాంగ రచనకు మూడు సంవత్సరాలు పట్టిందని పేర్కొన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటానికి ఈ నాటి పాలకులు పూనుకున్నారు. రాబోయే ఎన్నికలలో 400 స్థానాలు సంపాదించి, రాజ్యాంగాన్ని, మౌలిక స్వరూపాన్ని పూర్తిగా మార్చే ఉద్దేశంలో వున్నారు. వీటిని ఎదుర్కోవాలంటే రాబోయే ఎన్నికలలో మతతత్వ శక్తులు ఓటమికి పౌరసమాజం నుంచి మేధావులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ప్రజలు కృషి చేయాల్సి వుంది. ఈ కృషి జరిగి రాజ్యాంగాన్ని సంరక్షించుకోవటమే డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.



వ్యాసకర్త,
వెంపటి సైదులు ప్రెసిడెంట్
బహుజన స్టూడెంట్స్ సంఘం తెలంగాణ,
ఫోన్ :6281309365

NN NEWS
నగర నిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE